నాకు మరిదక్క నేదు. బొట్టికోసం, బొట్టిదు కోసం బెంగెట్టుకు సచ్చిపోయింది...దానికెన్ని బాధలు పెట్టినాను..దాని ఉసురు నాకుతగిలింది బాబూ సేసినపాపం ఎక్కడికిపోతాది సెప్పండి? అందుకే నాకేటి మిగిలింది బాబూ? ఏమిటి మిగిలింది?

"సిన్నప్పుడెంత జలసాగా బతికినాను బాబూ...సెవితే నమ్మరుగాని వోరానికి నాలుగైదుసార్లు సుక్క పడవలసిందే. ఇంటికాడ మాంసంగాని కూర నేకపోతే మెతుకు పొక్కేది కాదు. రోజుకు రెండుమూడు రూపాయలు దొరికినవి బాబూ సె ప్పెనమ్మరుగాని. ఆ రోజుల్లో ఏటిఅంతా కారుసవక గదా... మహాజలసాగా ఎల్లేది ఎవ్వారం. ఎక్కడలేని సుట్టాలూ వొచ్చి తినేవారు బాబూ. మరిప్పుడో...

"...సేతిలో బెల్లం ఉన్నంతవరకే
కాకి బల్లమంటా
సేతిలో బెల్లం జారిపోయిన
ఎవరురారు వెంట"

అంతేబాబూ నోకం, అంతే...కట్టుకున్న ఆడది నేక. కావలసినోల్లు నేక, సుట్టాలుపక్కాలు నేక ఒంటొద్దుబండినాగ ఎందుకు బాబూ యీ జలను ?...బాబూ నిద్దరోతున్నారేటి? వొచ్చి సినామ అదుగో ఆ మలుపు తిరిగితే అదే..ఇదొక గతకల దారి బాబూ...రోడ్డు సన్నం, రద్దీ ఎక్కువ. గూడుసెడ్డు సామాన్లబల్లు షేకటరీబళ్ళు, పల్లెటూరోళ్ళ సంతబళ్లూ అన్నీ యిక్కడే తగుల్తాయి బాబూ...టుర్, టుర్...నెగ్గు నెగ్గు. తప్పుకోవయ్యా తప్పుకో...ఏయ్ బండోడా, ఎడవడికి తోల రా

